# శ్రీ కాళహస్తీశ్వరస్వామి

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



భారతీయ దేవాలయాలు ప్రార్థన కోసం ఏర్పరచబడిన ప్రదేశాలు కావు. ఎప్పుడూ ఎవరూ అక్కడ ప్రార్థన చేయించరు. ఈ సంప్రదాయంలో మీకు ఎప్పుడూ చెప్పదేమిటంటే మీరు ఒక దేవాలయానికి వెళ్తే అక్కడ మీరు కొంచం సేపు కూర్చోవాలి. ఎందుకంటే ఈ దేవాలయాలు శక్తి కేంద్రాలు. ఇవి పబ్లిక్ ఛార్జింగ్ ప్రదేశాల లాంటివి. ప్రతీ రోజు ఉదయాన్నే, స్నానం చేసి, దేవాలయానికి వెళ్లి కూర్చుని ఆ శక్తిని పొంది మిమల్ని మీరు శక్తివంతులను చేసుకోవాలని, ఆ తరువాతే ఈ ప్రపంచంలోకి సరైన ప్రకంపనలతో వెళ్ళాలని చెప్పేవారు.

## పంచ భూత లింగాలు ఏంటో తెలుసా?

పరమేశ్వరుడు లింగరూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. ఆ లింగరూపాన్ని దర్శించుకునే వారికి సకలసంపదలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. అందులో కీలకమైన పంచలింగాలు. పృథ్విలింగం, ఆకాశలింగం, జలలింగం, తేజోలింగం, వాయులింగములను పంచభూతలింగాలు అంటారు.

## 1. పృథ్విలింగం:

ఇది మట్టిలింగం. కంచిలో ఉంది. ఏకాంబరేశ్వర స్వామి అంటారు. పార్వతీదేవిచే ఈ లింగం ప్రతిష్ఠించబడినది. ఇక్కడున్న అమ్మవారి పేరు కామాక్షీదేవి. అష్టాదశ పీఠాలలో ఇది ఒకటి.

## 2. ఆకాశలింగం:

ఇది తమిళనాడులోని చిదంబర క్షేత్రంలో ఉన్నది. ఆకాశలింగ దర్శనం రహస్యమైనది. ఆకాశంవలే శూన్యంగా కనిపిస్తుంది. లింగ దర్శనముండదు. అందువల్లనే చిదంబర రహస్యం అనే పేరు వచ్చినది. ఈ క్షేత్రంలో నటరాజస్వామి, శివకామ సుందరి అమ్మవార్లు మాత్రమే ఉంటారు.

## 3. జలలింగం:-

ఈ లింగం క్రింద ఎప్పుడూ నీటి ఊట ఉండటం వలన దీనిని జలలింగం అంటారు. ఇది తమిళనాడులోని తిరుచురాపల్లికి సమీపంలో జంబుకేశ్వర క్షేత్రంలో ఉంటుంది. ఈ స్వామి పేరు జంబుకేశ్వరుడు. అమ్మవారి పేరు అఖిలాండేశ్వరి. బ్రహ్మహత్యా పాతక నివారణకోసం పరమేశ్వరుడు జంబూక వృక్షం క్రింద తపస్సు చేసినందుకే ఇక్కడి శివునికి జంబుకేశ్వరుడని పేరువచ్చెను.

## 4. తేజోలింగం:

తమిళనాడులోని అరుణాచలంలో తిరువన్నామలై క్షేత్రంలో తేజోలింగం ఉన్నది. అరుణాచల శిఖరాగ్రంపై అగ్నిశిఖ ఒకటి ఆవిర్భవించి తేజోలింగ రూపమయ్యాడు శివుడు. ఈయన పేరే అరుణాచలేశ్వరుడు. అమ్మవారి పేరు అరుణాచలేశ్వరి.

## 5. వాయులింగం:

ఆంధ్రప్రదేశ్ తిరుపతికి దగ్గరలోని శ్రీ కాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని లింగమే వాయులింగం. ఈయన పేరు కాళహస్తీశ్వరుడు. అమ్మవారి పేరు జ్ఞానప్రసూనాంబ. సాలెపురుగు, పాము, ఏనుగులకు మోక్షము ప్రసాదించిన క్షేత్రం. ఇవే పంచభూతలింగాలుగా ప్రసిద్ధి చెందినవి.

## శ్రీకాళహస్తి లో శ్రీకాళహస్తీశ్వరుని గురించి తెలుసుకుందాం:-

బ్రహ్మకు జ్ఞానబోధ చేసిన క్షేత్రమే శ్రీ కాళహస్తి

మనకువున్న ప్రముఖ శైవ క్షేత్రాల్లో శ్రీకాళహస్తి ఎంతో ప్రముఖమైనది. పరమేశ్వరుడు స్వయంగా బ్రహ్మకు జ్ఞానబోధ చేసిన క్షేత్రమిది. దక్షిణకాశిగా పేరున్నఈ క్షేత్రంలో స్వామి స్వయంభు వాయు లింగంగా దర్శనమిస్తాడు. దీనికి రుజువుగా గర్భాలయంలో స్వామి చెంత వెలిగే 2 దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది. సువర్ణముఖి తీరాన ఉన్న ఈ శ్రీకాళహస్తి క్షేత్రంలో అమ్మవారు జ్ఞానప్రసూనాంబగా భక్తులకు దర్శనం ఇస్తోంది.

ఈ శ్రీకాళహస్తి ప్రస్తావన స్కంద, శివ, లింగ పురాణాల్లో వుంది. పూర్వం వశిష్ట, విశ్వామిత్ర వైరం కారణంగా వసిష్టుడు తన 100 మంది కొడుకులనూ కోల్పోతాడు. పుత్రవియోగం వల్ల ఆ మహర్షి ఈ గజకాననానికి( ఈ క్షేత్ర

పూర్వనామం) వచ్చి పర్వతం మీదినుంచి దూకి ప్రాణత్యాగం చేయబోగా భూమత వారించి శివుని గురించి తపస్సు చేయమని చెబుతుంది. తపస్సు గావించిన వశిష్టునికి మహాదేవుడు దక్షిణామూర్తి రూపంలో మర్రిచెట్టు కింద దర్శనమిచ్చి వరం కోరుకోమనగా స్వామిని అక్కడే కొలువై ఉండమని కోరుకున్నాడట. నాటినుంచి శ్రీకాళహస్తి జ్ఞానక్షేత్రమైంది.

ఈ క్షేత్రానికి సంబంధించిన మరో ప్రముఖ గాథ జనసామాన్యంలో ప్రచారంలో ఉంది. దీనిప్రకారం.. పూర్వం శ్రీ-సాలె పురుగు, కాళ – సర్పము, హస్తి – ఏనుగు అనే ఈ మూడు జీవులు స్వామిని రోజూ అర్చించేవి. స్వామి పూజ విషయంలో వాటిమధ్య వచ్చిన పోటీ కారణంగా వైరం ఏర్పడి ప్రాణాలు కోల్పోయిన ఆ జీవులు స్వామి కృపచే ముక్తిని పొందాయి.ఆ మూడు జీవుల పేరిటే ఈ క్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు వచ్చిందని పెద్దలు చెబుతారు. ఇందుకు రుజువుగా ఇక్కడి ఆలయం ముందు ఈ మూడు జంతువుల విగ్రహం కూడా వుంది. పూర్వం కన్నప్ప(తిన్నడు) అనే వేటగాడు అడవిలో దుమ్ముతో కప్పబడి ఉన్న శివలింగాన్ని చూసి, ఆ స్థలాన్ని శుద్ధి చేసి పుక్కిటబట్టిన నీటితో శివలింగాన్ని శుభ్రం చేసేవాడు. మాంసం మొదలు ఆ రోజు ఏది దొరికితే అదే స్వామికి నివేదించేవాడు.

అమాయకుడైన అతని భక్తికి మురిసిపోయిన శివయ్య అతడిని పరీక్షించాలని అనుకొంటాడు. ఇందులో భాగంగా అతడు పూజించే శివ లింగానికి ఉన్న

రెండు కళ్ళలో ఒకదాని నుంచి రక్తం స్రవింపజేస్తాడు. స్వామి కంటికి గాయమైందని భావించిన కన్నప్ప బాణంతో తన కన్ను తీసి రక్తం కారుతున్నచోట పెట్టగానే రక్తం కారం ఆగిపోతుంది. అయితే కన్నప్ప భక్తిని మరింత పరీక్షించాలని భావించిన ఈశ్వరుడు శివలింగపు రెండో కంటి నుంచి రక్తం కారేలా చేయగా క్షణం ఆలోచించకుండా రెండో కంటినీ తీసి శివలింగానికి అమర్చి సంతోషపడిపోతాడు. అమాయకుడైన ఆ బోయవాడి పరమ భక్తికి చలించి పోయిన పరమేశ్వరుడు కన్నప్పకు దర్శనమిచ్చి ముక్తిని ప్రసాదిస్తాడు. అందుకే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ పరమశివుని కంటే ముందుగా భక్తుడైన కన్నప్పకు ఇక్కడ తొలిపూజ చేస్తారు.

ఈ కన్నప్ప భక్తికి పరవశించి ఆదిశంకరులు తన శివానందలహరిలో కన్నప్పను ప్రస్తావించారు. ఈ ఆలయంలో శివలింగం సాధారణ రూపానికి భిన్నంగా చతురస్రాకారంగా ఉంటుంది. దేశంలోనే ఇతర ఆలయాల్లో భక్తులు సవ్యదిశలో ప్రదక్షిణం చేసి మూలవరులను దర్శించుకుంటుండగా, ఈ ఒక్క క్షేత్రంలో మాత్రం అపసవ్య దిశలో ప్రదక్షిణం చేసి శివుని, జ్ఞానప్రసూనాంబను దర్శించుకుంటారు. ఇక్కడి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు తల ఓ వైపు వాల్చి భక్తులకు దర్శనమిస్తుంది. ఇలా ఏ క్షేత్రంలో కూడా లేదు. నవగ్రహ కవచ సహిత శివలింగం ఉన్నకారణంగా సకల గ్రహాలూ స్వామి ఆధీనంలో ఉంటాయి.

రాహుకేతు, కుజ, నాగదోషాలున్నవారు స్వామి చెంత దోష నివారణ పూజలు చేయిస్తే సమస్యలు తీరతాయని భక్తుల విశ్వాసం. అలాగే గ్రహణాలతో నిమిత్తం లేకుండా ఏడాదిపొడవునా స్వామిని సేవించుకోవచ్చు. ఈ ఆలయ ప్రాంగణంలోని మణికుండేశ్వరాఖ్యలో ప్రాణాలు విడిచిన వారికి కాశీ క్షేత్రంలో వలే ఈశ్వరుడే స్వయంగా తారక మంత్రోపదేశం చేసి కైలాసప్రాప్తిని కలిగిస్తాడని భక్తుల నమ్మకం. ఆదిశంకరులు దర్శించి, శ్రీ చక్ర స్థాపన చేసిన ఆలయమిది. ఈ ఆలయం ప్రాచీన ద్రవిడ వాస్తు వైభవానికి నిదర్శనం. ఆలయంలో ఉన్న వేయి కాళ్ళ మంటపపు అందం, ఆలయ పైకప్పు మీద క్షేత్ర విశేషాలను వివరించే వర్ణ చిత్రాల సొగసు గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మవారి సన్నిధికి దగ్గరలోని ఒక ప్రదేశంలో నిలబడితే ఆలయ ప్రధాన గోపురాలన్నీ కనిపిస్తాయి.

ఈ తరహా నిర్మాణాలు దేశంలో బహుకొద్ది మాత్రమే ఉన్నాయి. ఈ ఆలయపు దక్షిణ గాలిగోపురాన్ని ఒకటవ కులోత్తుంగ చోళుడు నిర్మించగా, మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర అనుబంధ ఆలయాల్ని నిర్మించాడు. క్రీస్తుశకం 1516లో శ్రీకృష్ణదేవరాయల వారు వంద స్థంభాల మంటపం మరియు అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలిగోపురాలు నిర్మించాడు. 1529లో అచ్యుతరాయల పట్టాభిషేకం సైతం ఈ ఆలయంలోనే జరిగింది. అష్టదిగ్గజాలలో ఒకడు, శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని రచించి, ఆ స్వామి

సేవలో తరించిన ధూర్జటి ఇక్కడివాడే. భక్తులు ఆలయ తూర్పు ద్వారం గుండా ప్రవేశించి, ముందుగా పాతాళ గణపతిని దర్శించి, ఆ తర్వాత స్వామిని దర్శించుకుంటారు.

ఆలయంలో దక్షినాభి ముఖంగా కొలువై ఉండే దక్షిణామూర్తి సన్నిధిలో ఆయనను స్మరించుకుంటే సరస్వతీ కటాక్షం కలుగుతుంది. ఇక్కడ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం చాలా మంచిది. ప్రధాన ఆలయం తర్వాత శ్రీకాళహస్తిలో తప్పక చూడాల్సిన ఆలయాల్లో చతుర్ముఖేశ్వర ఆలయం ఒకటి. బ్రహ్మ, మహేశ్వరుల కోసం నిర్మించిన ఈ చిన్న గుడిలోని శివలింగం అన్నివైపుల నుంచి దర్శించేలా 4 ముఖాలతో ఉంటుంది. ఇక్కడ ఆలయాలలో సహస్ర లింగ దేవాలయం మరొకటి. ఏకశిలపై వేయి లింగాలు చెక్కిన ఈ శివలింగాన్ని దర్శించిన వారి పాపాలు పోతాయని భక్తులు విశ్వసిస్తారు. అలాగే, శ్రీకాళహస్తిలోని 1200 – 1500 ఏళ్ళ నాటి శ్రీ చక్రేశ్వర స్వామి దేవాలయాన్ని భక్తులు దర్శిస్తారు. ఈ చిన్న ఆలయంలోని శివలింగం దక్షిణాదిలోని అతి పెద్ద శివలింగంగా పేరుపొందింది.

శ్రీకాళహస్తి లోని ప్రసన్న వరదరాజ స్వామి దేవాలయం సైతం ఎంతో పేరుపొందింది

ఈ క్షేత్రంలో ఆలయంలోకి వెళ్లకుండానే కైలాసగిరుల ప్రదక్షిణ చేస్తే పరమశివుని దర్శించుకున్నట్లే. ఈ భూమి మీద దక్షిణ కాశీలు చాలా

ఉన్నాయి. దక్షిణ కైలాసం మాత్రం ఒక్కటే ఉంది. అదే శ్రీకాళహస్తి, ఇది వాయులింగ క్షేత్రం. వాయువు అంటే ప్రాణం. వాయువు ఉంటేనే ప్రాణం ఉంటుంది. ప్రాణం ఉంటేనే వాయువు ఉంటుంది. వాయువంతటి గొప్పక్షేత్రం ఇది. ఈ క్షేత్రంలో వెలసిన జ్ఞానప్రసూనాంబ అమ్మవారు ఇంద్రునికే జ్ఞానాన్ని ప్రసాదించిన దేవత. ఈ క్షేత్రంలో పరమశివుడే కైలాసగిరులుగా వెలిశాడు. భూలోకంలో ఇంత పరమ పవిత్రమైన క్షేత్రం మరెక్కడా లేదు.ఇక్కడ ఆలయ శిఖరం దర్శనం చేసుకుంటే కైలాసం చూసినట్లే. భక్తుడికి అగ్రతాంబులం వేసిన క్షేత్రం కూడా ఇదే. అందుకే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పరమశివుని ముఖ్య భక్తుడైన భక్తకన్నప్పకు మొదటి పూజ చేస్తారు. దేశంలోనే అన్ని ఆలయాల్లో భక్తులు సవ్యదిశలో ప్రదక్షిణం చేసి స్వామి, అమ్మవారిని దర్శించుకుంటారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో మాత్రం అపసవ్య దిశలో ప్రదక్షిణం చేసి శివుని, జ్ఞానప్రసూనాంబను దర్శించుకోవడం ఇక్కడ ప్రత్యేకత. అందుకే ఇక్కడ రాహు-కేతువులు శాంతిస్తున్నాయి. శ్రీకాళహస్తిలో పశ్చిమాభిముఖాన స్వామివారి ఆలయం ఉండటంతో ఖ్యాతి నలుదిశలా వ్యాప్తి చెందుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో తూర్పు ద్వారం గుండా ప్రవేశించి… మొదట పాతాళ వినాయకస్వామిని దర్శించుకున్నాక శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుంటే మంచిది.

నక్కీరుడు అనే భక్తుడు కుష్టువ్యాధితో బాధపడుతూ చరమాంకంలో శివుని దర్శించుకుని మోక్షం పొందాలని భావించాడు. కైలాసానికి ఎలా చేరుకోవాలో తెలియలేదు. శ్రీకాళహస్తి క్షేత్రానికి వెళ్లి శివుని దర్శించుకున్నాక శిఖరదర్శనం చేసుకోవాలని అదృశ్యశక్తి ఉపదేశం చేసింది. అలా దర్శనం చేసుకోవడంతో నక్కీరుని కుష్టువ్యాధి నయమైంది. పాతాళ గణపతి ఆలయం వద్ద నాలుగు పర్యాయాలు విఘ్నేశ్వరస్వామిని తలచుకుంటే భక్తులకు మోక్షం లభిస్తుంది. శ్రీకాళహస్తి క్షేత్రంలో వాయులింగేశ్వ రుడు నవగ్రహ కవచం ధరించి ఉన్నాడు. ఇలా ధరించడంతో గ్రహాలన్నింటినీ శివుడు తన ఆధీనంలో ఉంచుకున్నాడు. శ్రీకాళహస్తిలో కొలువైఉన్న జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించడానికి తల ఓ వైపువాల్చి ఉంది. ఇలా ఏ క్షేత్రంలో కూడా లేదు.

మృత్యువును జయించిన గురుదక్షిణామూర్తి కూడా ఈ క్షేత్రంలో దక్షిణాది ముఖాన ఉన్నాడు. ఇదే ఈ ఆలయ ప్రత్యేకత. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఒక క్షణం కళ్లు మూసుకుని ఆయనను స్మరించుకుంటే సరస్వతీ కటాక్షం కలుగుతుంది. చిన్నారులకు గురుదక్షిణామూర్తి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించడం చాలా మంచిది. ఒక మాటలో చెప్పాలంటే శ్రీకాళహస్తి క్షేత్రం పరమశివుని ఆవాసం. ఈ క్షేత్రంలో ఉండటం ఎంతో అదృష్టం. శ్రీకాళహస్తిలో అడుగు పెడితే పుణ్యం లభించినట్లే.

శ్రీ కాళహస్తి..........!!

శ్రీ కాళహస్తి లో ఉన్న శివలింగం పంచభూతలింగాల్లో ఒకటైన వాయు లింగం . మీరు దర్శనం చేస్కునేటప్పుడు గమనిస్తే లింగానికి ఎదురుగ ఉన్న దీపం స్వామి వారి నుంచి వస్తున్నా గాలికి దీపం ఊగుతూ కనిపిస్తుంది . అక్కడ ఉన్న పూజారులు మీకు చెబుతారు .. మరో విషయం ఏమిటంటే మనం అక్కడ ఇతర కోరికలు ఏమి కోరకూడదు అని పెద్దలు చెబుతారు .. ఈ ఆలయం లో స్వామి వారి కంటే ముందే అమ్మవార్కి ఉదయాన్నే పూజలు ప్రారంభిస్తారు .. భక్తుడైన కనప్ప కొండపైన దేవుడు కొండ క్రింద ఉన్న పుణ్యక్షేత్రం శ్రీ కాళహస్తి . ముందుగా భక్త కన్నప్పను దర్శించుకుని తరువాత స్వామి వారని దర్శనం చేస్కోవాలి అని స్థలపురాణం .. స్వామి వారి ఆలయం నుంచి బయటకి వచ్చేటప్పుడు కుడిపైపుకి వైపు కి మీరు వెళ్తే అక్కడ చోట నుంచి చూస్తే .. భక్తకన్నప్ప గుడి , అమ్మవారి గుడి , ఆలయ ద్వజస్థంబం కనిపిస్తాయి . అక్కడ ఉన్నవాళ్ళని అడగండి వాళ్ళు చూపిస్తారు . ఇక్కడ నుంచి తిరుపతికి రెగ్యులర్ గ బస్సు లు ఉంటాయి . ఆలయం బయట నిలబడితే అక్కడికే వచ్చి ఆగుతాయి సుమారు 1గం ‖ సమయం పడుతుంది .

## చారిత్మాక ప్రాశస్త్యం........

క్రీస్తు పూర్వం ఒకటి రెండు శతాబ్దంలో వ్రాయబడిన తమిళ గ్రంధములో శ్రీ కాళహస్తిని దక్షిణ కైలాసముగా పేర్కొనబడినది.రెండు మూడోవ శతాబ్దంలో

అరవైముగ్గురు శైవనాయన్మారులను శివ భక్తులలో ముఖ్యులైన అప్పర్ సుందరర్,సంభంధర్,

మణిక్యవాచగర్ అనువారలు ఈ క్షేత్రమును సందర్శించి కీర్తించారు.మూడోవ శతాబ్దంలో సట్కిరర్ అను ప్రసిద్ధ తమిళ కవీశ్వరుడు రత్నముల వంటి నూరు తమిళ అందాదిలో శ్రీ కాళహస్తిశ్వరుని సోత్రరుపంగా కీర్తించాడు.జగద్గురు శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరులు వారి ఈ క్షేత్రమును సందర్శించి అమ్మవారి ఎదుట శ్రీ చక్ర ప్రతిష్ఠాపన గావించియున్నారు.వారె స్పటికలింగము నొకటి నెలకోల్పినారు.పల్లవ,చోళ ,విజయనగర రాజుల కాలపు శిల్ప కళ వైపుణ్యం ఈ క్షేత్రమును వెలసినవి.క్రి.శ. 1516 లో శ్రీ కృష్ణదేవరాయలు పెద్ద గాలిగోపురమును , నూరు కాళ్ళ మండపమును (రాయల మండపము) నిర్మించినారు

## శ్రీకాళహస్తిశ్వరస్వామి మహత్యం.....

శ్రీకాళహస్తిశ్వరస్వామి స్వయంభువు,శ్రీ అనగా సాలె పురుగు,కళా అనగా పాము,హస్తి అనగా ఏనుగు,ఈ మూడు జంతువులు శివభక్తి వలన సాయుజ్యం పొంది శివునిలో గలసిపోయినవి.అందువలన ఇచ్చట స్వామి వారికి శ్రీ కాళహస్తిశ్వరుడు అని ఈ పురముకు శ్రీ కాళహస్తి అనియు పేరు వచ్చెను

## సాలె పురుగు - శివ సాయుజ్యం.....

కృతయుగంలో చెలది పురుగు తన శరీరం నుంచి వచ్చు సన్నని దారంతో కొండపైనున్న శివునికి గుళ్ళ గోపురాలు ప్రాకారములు కట్టి శివుని పూజించుచుండెను.ఒకనాడు శివుడు పరిక్షింపదలచి అక్కడ మండుచున్న దేపములో తగిలి సాలీడు రచించిన గుడి గోపురములను తగులబడిపోవుచున్నట్లు చేసిను. ఇది చుసిన సాలీడు దీపమును మ్రింగుటకు పోగా శివుడు ప్రతక్ష్యమై దాని భక్తికి మెచ్చి వరము కోరుకోమనెను.అపుడు సాలీడును మరల తనకు జన్మ లేకుండా చేయమని కోరుకొనెను.అందుకు శివుడు సమ్మతించి సాలిడుని తనలో ఐఖ్యమైనపోవునట్లు చేసిను.ఈ విధముగా సాలీడు శివసాయుజ్జ్యము పొంది తరించింది

## నాగు పాము-ఏనుగు-శివారాధన చేసి తరించుట

ఏనుగు పాముల కథ త్రేతాయుగమున జరిగినది.ఒక పాము పాతాళము నుండి పెద్ద పెద్ద మణులను తెచ్చి ప్రతి దినము శివలింగమునకు పూజ చేసి పోవుచుండెను.త్రేతాయుగం ముగిసి,ద్వాపరయుగం వచ్చినది.అప్పుడు ఏనుగు శివలింగమునకు పూజచేసి పోవుచుండెను.త్రేతాయుగం ముగిసి ద్వాపరయుగం వచ్చినది.అప్పుడు ఏనుగు శివలింగమును సేవింపజొచ్చెను.అది స్వర్ణముఖి నదిలో స్నానమాచరించి తొండముతో

నీరు,పుష్పములు,బిల్వదళములు తెచ్చి,పాము సమర్పించిన మణులను త్రోసివేసి,తాను తెచ్చిన నీటితో అభిషేకం చేసి పుష్పములతో అలంకరించి పూజించి వెడలి పోవుచుండెను.మరునాడు ఉదయం పాము వచ్చి చూచి తాను పెట్టి వెళ్ళిన మణులను గానక వానికి బదులు బిల్వములు,పుష్పములు పెట్టియుండుట గాంచెను.అప్పుడు పాము మనస్సున చాలా బాధపడి వాడుక ప్రకారం ఏనుగు ఉంచి వెళ్ళిన పువ్వులను త్రోసివేసి,తాను ఇట్లు కొంత కాలము వరకు పాము ఉంచిన మణులను ఏనుగు ,ఏనుగు ఉంచిన పుష్పదులను పాము శుభ్రపరచి తమ తమ ఇష్టనుసరముగా పూజచేసి ఈశ్వరుని సేవించుచు వచ్చినవి..ఒక రోజు పాము విసుగెత్తి తన మణుల త్రోయబడి ఉండుటకు కోపం చెంది.ఈ విషయమునకు కారణము తెలుసుకొన గోరి ప్రక్కనే యున్నా పొదలో దాగి పొంచి యుండెను.అది గమనించిన పాము కోపముతో తన శత్రువుఅయిన ఏనుగు తొండములో దూరి కుంభస్టలమున నిలిచి డానికి ఉపిరి ఆడకుండా చేసెను.ఈ భాధకు ఏనుగు తాళ్ళజాలక ఈశ్వర ధ్యానంతోతొండముతో శివలింగము తాకి శిరస్సును గట్టిగా రాతికిమోది తుదకు మరణించెను.ఆ శిలాఘతమునకు ఏనుగు కుంభస్టలమున నుండిన పాము గూడా చచ్చి బయటబడినది.ఇట్లు ఇద్దరు తమ తమ నిజ స్వరూపంతో రుద్ర గణములుగా మరి స్వామి ఐఖ్యమొందిరి.

ఈ స్మృతి చిహ్నంగా కాళము పంచ ముఖ ఫణాకారముగా శిరోపరిభాగమునకు ఏనుగు సూచకముగా రెండు దంతములను,సాలె పురుగు అడుగు భాగంలోనూ,తన లింగాకృతిలో నైక్యమొనరించుకొని శివుడు శ్రీ కాళహస్తిశ్వరుడుగా ఇచ్చట దర్సనం ఇచ్చుచున్నాడు.ఆనాటి నుండి ఈ పుణ్యక్షేత్రంకు `శ్రీ -కళా-హస్తి అని పేరు వచ్చింది

శ్రీ కాళహస్తి లోని గాలి గోపురం. శ్రీకాళహస్తికే మారుపేరుగా వుండిన ఈ రాయల గోపురము కూలి పోయింది.

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమున కెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని 'దక్షిణ కాశీ ' అని అంటారు. శ్రీ కాళ హస్తి తిరుపతికి సుమరు నలబై కిలోమీటర్ల దూరంలో వున్నది. అన్ని విదాల రవాణ సౌకర్యాలున్నవి.

ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ , అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్టుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య

కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెంటనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి వారికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడైన కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమర్చాడు. స్వామి ప్రత్యక్షమై భక్తుడైన కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదించాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకము లయిన చిత్రములు వున్నాయి. " మణికుండేశ్వరాఖ్య " అనే మందిరమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీపములో గల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వారము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులై వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకైలాస మనియు, సత్య మహా

భాస్కరక్షేత్ర మనియు , సద్యోముక్తి క్షేత్రమనియు, శివానందైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది. ఆలయానికి ఆనుకుని ఉన్న కొండ రాళ్ళపై పల్లవుల శైలిలో చెక్కబడిన శిల్పాలను గమనించవచ్చు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని నిర్మించాడు. మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాల్ని నిర్మించాడు. క్రీస్తుశకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను మరియు నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర సామ్రాజ్యాధీశుడైన శ్రీకృష్ణదేవరాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన వంద స్థంభాలు కలిగిన మంటపం మరియు అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలిగోపురం నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ గోపురాన్ని 1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా నిర్మించినట్లు తెలియజేస్తుంది. ఈ గోపురం మే 26, 2010 న కూలిపోయింది.

క్రీస్తుశకం 1529 అచ్యుతరాయలు తన పట్టాభిషేక మహోత్సవాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపు కొన్నాడు. 1912లో

దేవకోట్టై కి చెందిన నాటుకోట్టై చెట్టియార్లు తొమ్మిది లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం ద్వారా దేవాలయానికి తుది రూపునిచ్చారు. ఈ దేవాలయం దేశంలోని అతి పెద్ద దేవాలయాలలో ఒకటి. ఆలయం లోపల అమ్మవారి సన్నిధికి సమీపంలో ఒక ప్రదేశం నుంచి భక్తులు బయట వున్న కొన్ని ప్రధాన గోపురాలను సందర్శించవచ్చు. ఇలాంటి సదుపాయం భారతదేశంలో కేవలం కొన్ని ఆలయాలకు మాత్రమే ఉంది. రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు ఈ ఆలయంలో విశేషంగా జరుగుతాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించుకుంటారు. ఇంకా రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకం మొదలైన పూజలు కూడా జరుగుతాయి.

శ్రీ కాళహస్తి ఆలయ ప్రాంగణము.....

* నాలుగు దిక్కుల దేవుళ్ళు.....

శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయకుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణామూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్ధ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభిముఖుని గాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు.

కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృథ్వీలింగము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలింగము, అరుణాచలంలో తేజోలింగము, చిదంబరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వరూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటాయని చెబుతారు.

శ్రీకాళహస్తి ఆలయ రథము. దీనిపై స్వామివారిని ఉత్సవ సమయంలో ఊరేగిస్తారు

* గోపురాలు.....

ఆలయానికి నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు, మరియు 120 అడుగుల ఎత్తుగల రాజగోపురం (కృష్ణదేరాయలు కట్టించినది) ఉన్నాయి. స్వామి గ్రామోత్సవం ఈ గోపురంనుండే మొదలవుతుంది. ఆలయానికి చేరుకోవడానికి ముందుగా "తేరు వీధి"కి ఎదురుగా ఉన్న భిక్షాల గోపురంనుండి వస్తాడు. జంగమ రూపుడైన శివుని సేవించి తరించిన దేవదాసి "బిచ్చాలు" దీనిని కట్టించిందట. ఈ గోపుర నిర్మాణం యాదవ నరసింహరాయల కాలంలో జరిగిందని అంటున్నారు. తూర్పు గోపురాన్ని "బాల జ్ఞానాంబి గోపురం" అని, ఉత్తరం గోపురాన్ని "శివయ్య గోపురం" అని, పశ్చిమ దిక్కు గోపురాన్ని "తిరుమంజన గోపురం" అని అంటారు. తిరుమంజన గోపురానికి కుడివైపున "సూర్య పుష్కరిణి", ఎడమవైపున

"చంద్ర పుష్కరిణి" ఉన్నాయి. స్వామి అభిషేకానికి, వంటకు నీటిని సూర్యపుష్కరిణి నుండి తీసుకెళతారు. ఈ గోపురంనుండి సువర్ణముఖి నదికి వెళ్ళవచ్చును. దక్షిణం గోపురంనుండి భక్త కన్నప్ప గుడికి, బ్రహ్మ గుడికి వెళ్ళవచ్చును.

* రాహు కేతు క్షేత్రము.......

ఇది రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గరైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచముఖ నాగలింగేశ్వరునిగా దర్శనమిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మదేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి "రాహు కేతు క్షేత్రము" అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు. స్వామి కవచము నవగ్రహ కవచమునకు అలంకారములు చేస్తారు.

* దక్షిణామూర్తి....

దక్షిణాభిముఖంగా ఉన్న ఆలయ ప్రవేశ ద్వారంనుండి లోనికి ప్రవేశించగానే ఉత్తరముఖంగా కొలువైయున్న దక్షిణామూర్తిని దర్శించవచ్చును. దక్షిణామూర్తి పూజలందు కొనడం కారణంగా ఇది జ్ఞాన ప్రధానమైన క్షేత్రం

అయ్యింది. ఈ విధమైన దక్షిణామూర్తి విగ్రహం వేరెక్కడా కనుపించదు. ఇక్కడ వైదిక సంప్రదాయానికి ప్రముఖస్థానం ఉంది.

ఆలయంలో జరిగే కొన్ని సేవలు - కర్పూర హారతి, అష్టోత్తర అర్చన, సహస్ర నామార్చన, త్రిశతి అర్చన, పాలాభిషేకము, పచ్చ కర్పూరాభిషేకము, కాశీ గంగాభిషేకము, రుద్రాభిషేకము, నిత్యదిట్ట అభిషేకము, శ్రీ శనేశ్వరస్వామి అభిషేకము, శుక్రవారం అమ్మవారి ఊంజలి సేవ, వివాహ కట్నం, పంచామృతాభిషేకము, అఖండ దీపారాధన కట్నం, నిత్యోత్సవం (ఉదయం), ప్రదోష నంది సేవ, ఏకాంత సేవ, వాహన పూజ, సుప్రభాత సేవ, శని నివారణ జ్యోతిదీప కట్నం, తళిగ కట్నం, సర్పదోష (రాహు కేతు) పూజ, పౌర్ణమినాడు ఊంజల్ సేవ, నంది సేవ, పెద్ద వెండి సింహ వాహనము

*** తీర్థాలు..**

ఆలయం పరిసరాలలో 36 తీర్థాలున్నాయట. సహస్ర లింగాల తీర్థము, హరిహర తీర్థము, భరద్వాజ తీర్థము, మార్కండేయ తీర్థము, మూక తీర్థము, సూర్య చంద్ర పుష్కరిణులు వాటిలో ముఖ్యమైనవి. దేవాలయంలోని "పాతాళ గంగ" లేదా "మూక తీర్థము"లోని తీర్థాన్ని సేవిస్తే నత్తి, మూగ లోపాలు పోయి వాక్చాతుర్యం కలుగుతుందటారు.

*** ఇతర విశేషాలు.....**

ధర్మ కర్తల మండలి పరిపాలనలో, దేవాదాయ శాఖ అధ్వర్యంలోఆలయ నిర్వహణ జరుగుతుంది. యాత్రికుల కొరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి వసతి గృహం, జ్ఞానప్రసూనాంబ వసతి గృహం, బాలజ్ఞానాంబ సత్రము, శంకరముని వసతిగృహము, త్రినేత్రనటరాజ వసతిగృహము, తిరుమల తిరుపతి దేవస్థానం వసతిగృహము ఉన్నాయి. పట్టణంలో ప్రైవేటు వసతిగృహాలున్నాయి.

